క్లుప్తంగా

జల సంరక్షణపై అవగాహన



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భూగర్భ జలశాఖ వారి ఆధ్వర్యంలో విజన్ సంస్థ వారి సహకారంతో భూగర్భ జల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు, హైడ్రాలజిస్ట్ హరి హాజరై, నీటి ప్రాముఖ్యతను వివరించారు. విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. వెంకటేశ్వర్లు, సాయిలు, శ్రీనివాస్, లింగన్న, రవి,మోహన్‌రెడ్డి, గంగాధర్, లతా పాల్గొన్నారు.

సర్వేలో ఆశలకు మినహాయింపు ఇవ్వాలి



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటింటి సర్వేలో ఆశ వలంటీర్లకు మినహాయింపు ఇవ్వాలని ఆశ వలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు నూర్జహాన్ కోరారు. ఈమేరకు డీఎంహెచ్‌వోకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్యలపై నవంబర్ 4న నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సంఘ ప్రతినిధులు రేణుక, శోభ, రాధా, లలిత, రేవతి, చందన, రాణి, సుజనా, సాహిర, వహీదా పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు సరికాదు



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో తాను ఎలాంటి ప్రభుత్వ భూములను కబ్జా చేయలేదని రాజకీయ కక్షతోనే కొందరు కాంగ్రెస్ నాయకులు వీడీసీ పేరిట తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డెం నర్సయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ప్రభుత్వ భూములను కబ్జా చేసినట్లు ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు ప్రజావాణితో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రాలు అందజేయడం దురదృష్టకరమన్నారు. తనపై ఆరోపణలు చేసిన వారే గ్రామంలో ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసినట్లు ఆరోపించారు. అలాగే ఒక డీలర్‌గా రేషన్ షాపులో ప్రభుత్వ నిబంధనలకు లోబడే బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరంగా ముందుకు వెళతానని ఆయన హెచ్చరించారు.

స్వర్గయాత్ర రథం వితరణ



సుభాష్‌నగర్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలోగల కాశీ హరిశ్చంద్రఘాట్‌కు మంచాల శంకరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గయాత్ర రథాన్ని చైర్మన్ మంచాల జ్ఞానేందర్ వితరణ చేశారు. ఈమేరకు శనివారం జిల్లాకేంద్రంలోని శివాజీనగర్ చౌరస్తాలో స్వర్గయాత్ర రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈనెల 6న స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా కాశీలోని హరిశ్చంద్ర ఘాట్ నిర్వాహకులకు స్వర్గయాత్ర రథాన్ని ఉచితంగా అందజేయనున్నారు. రూ.10లక్షలతో స్వర్గయాత్ర రథాన్ని మంచాల జ్ఞానేందర్ ప్రత్యేకంగా తయారు చేయించారు. కాశీలో ఎవరికైనా స్వర్గయాత్ర రథం అవసరముంటే 89605–74743 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

దోమల నివారణపై అవగాహన



డిచ్‌పల్లి: మండలంలోని నక్కలగుట్ట తండాలో శనివారం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి వై.శంకర్ మాట్లాడుతూ..దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పలు ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ఎంఎల్‌హెచ్‌పి సుజాత, సిబ్బంది దేవపాల, సాయి వీర కుమారి, రాధిక, శోభ,సుజాత పాల్గొన్నారు.





నగరంలో పొగమంచు కారణంగా ఉదయం పూట లైట్లు వేసుకొని వెలుతున్న వాహనదారులు.. నిజామాబాద్ నగరంలో పొగమంచు

నగరాన్ని కమ్మేసిన పొగమంచు



నిజామాబాద్ జిల్లాకేంద్రాన్ని పొగమంచు కప్పేసింది. శనివారం తెల్లవారుజాము నుంచే జాతీయ రహదారి 44పై, నగరం అంతటా కనుచూపుమేర పొగమంచు కమ్ముకున్నది. పూర్తిగా పొగమంచు కమ్మేయడంతో రోడ్లపై వాహనాలు కనిపించని పరిస్థితి వచ్చింది. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణాలు సాగించారు. ఉదయం 9గంటలు దాటినప్పటికీ రహదారులు కనిపించక వాహనదారులు, ప్రజలు అవస్థలు పడ్డారు.

–నిజామాబాద్ నాగారం, సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్







మాధవనగర్ బైపాస్ రోడ్డుపై లైట్లు వేసుకొని వెలుతున్న వాహనదారులు.. ధర్మారం గ్రామం వద్ద..



44వ నంబర్ జాతీయ రహదారిపై..

విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలి



విద్యార్థి ప్రగతిని పరిశీలిస్తున్న డీఈవో దుర్గాప్రసాద్

డిచ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సూచించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరును, మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల టైం టేబుల్, ప్రత్యేక తరగతులను పరిశీలించి, విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రగతి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యం పరిశీలించారు. హెచ్ఎం సంధ్యానాయక్, సూర్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఖలీల్‌వాడి: సమాజంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రాసిక్యూటర్ ఎండీ రహీమొద్దీన్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య అన్నారు. నగరంలోని జిల్లా న్యాయస్థానంలోని హాల్‌లో శనివారం వారు కొత్త న్యాయ చట్టాలపై పోలీసులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నేర పరిశోధనలో పోలీసు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన చట్టాలను అవలంభించి నేరస్తులకు శిక్షపడేటట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వారి యొక్క పరిధిలోని పోలీసు వారికి సలహాలు ఇవ్వాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీసు రాజేశ్వర్, బంటు వసంత్, రాజారెడ్డి, నిజామాబాద్ డివిజన్లోని పోలీసు అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్, పలు కోర్టు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం బోధన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్యాంరావు, సమ్మయ్య డివిజన్ స్థాయి పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్ శాఖల అధికారులకు చట్టాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత–2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం న్యాయం, చట్టాలపై వారు అవగాహన కల్పించారు. బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ, ఎస్సైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



ధర్మారం(బి)లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



అమ్రాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా మానిటరింగ్ అధికారి సత్యనారాయణరావు తెలిపారు. మండలంలోని బర్ధిపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మారం (బి) గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని ఆయన సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్‌లో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఏఈవో మయూరి, సొసైటీ చైర్మన్ రామకృష్ణ, సీఈవో నారాయణరెడ్డి, రైతులు తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోపాల్: మండలంలోని బాడ్సి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోగల అమ్రాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్ దేవిదాస్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే రైతులు వెంటనే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు. నాయకులు డాన్ శ్రీను, తండా పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాంచరణ్, సౌమ్య (9వ తరగతి) ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–17 హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సీతయ్య తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

సిరికొండ మండలంలో..



సిరికొండ: రాష్ట్రస్థాయి హకీ పోటీలకు తూంపల్లికి చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జెడ్పీహెచ్ఎస్ పీడీ నాగేష్ శనివారం తెలిపారు. సంగారెడ్డిలో ఈ నెల 5నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు బైకస్ వర్షిత్, షేక్ అర్బాజ్, బాదావత్ శివశాంత్, మాలావత్ సిద్ధు, మాలావత్ భానుప్రకాష్ పాల్గొననున్నారు. క్రీడాకారులను ఎంఈవో రాములు, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని హేమలత అండర్–19 విభాగంలో జాతీయస్థాయి క్రికెట్ టోర్నీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని శనివారం అధ్యాపకులు సన్మానించారు.

రామాలయంలో అన్నసత్రం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు రామాలయంలో అన్నసత్రంను శనివారం ప్రారంభించారు. ఆలయంలో ఇప్పటి నుంచి ప్రతి శనివారం అన్నసత్రం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



క్రీడాదుస్తుల వితరణ



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం క్రీడాదుస్తులను పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో వితరణ చేసినట్లు ఇన్‌చార్జి హెచ్ఎం సత్యం శనివారం తెలిపారు. ఎంఈవో రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: మాక్లూర్ కేజీబీవీలో పని చేస్తున్న సీఆర్‌టీ గౌతమిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ కోరారు. ఈమేరకు ఆయన శనివారంజిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థిని చోరీ చేసిందనే కారణంతో మంత్రగాళ్ల వద్దకు తీసుకెళ్లడం సరికాదన్నారు.

మెస్ చార్జీల పెంపుపై హర్షం

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడంపై జిల్లా వార్డెన్ల సంఘం అధ్యక్షుడు మచ్చేందర్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. చార్జీల పెంపుతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే వసతి గృహాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడ త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

డిచ్‌పల్లి: నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల/ఉపాధ్యా యుల ఎన్నికల కోసం అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 6వరకు ఓట రు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నిజామాబాద్ రూరల్: అర్హులైనవారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు పట్టబద్రులు డిగ్రీ మెమో ఒరిజినల్, లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ–మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాప్ చేయాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు అని వివరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మోపాల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌హెచ్‌వో యాదగిరిగౌడ్ అన్నారు. మండల కేంద్రం శివారులో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని 25 మంది వాహనదారులకు రూ.3700 జరిమానాలు విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఏఎ స్‌ఐ రమేష్‌బాబు, కానిస్టేబుళ్లు, సిబ్బంది ఉన్నారు.

పాలకేంద్రం తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వినయక్‌నగర్‌లోగల కరీంగనగర్ డెయిరీ (పాలకేంద్రం)ను శనివారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు, వినియోగదారుల ఫోరం అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల ఓ వినియోగదారుడు కేంద్రంలో దూద్‌పేడ కొనుగోలు చేయగా, ప్యాకెట్ చెడిపోయింది. దీంతో అతడు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేంద్రంలో తనిఖీలు చేసి, ప్యాకెట్ శాంపిళ్లను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత షాపుకు అనుమతి లేదని గుర్తించారు.

విద్యార్థులకు చెక్కుల పంపిణీ



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక, చల్లగర్గ, మైలారం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉల్లాస్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ తరపున చదువుల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు రూ.1000 చొప్పున సంస్థ ప్రతినిధి మొచ్చే అశ్విన్, ఎంఈవో రమేష్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. వెంకట రాజారెడ్డి, హెచ్ఎం సత్యం, వీడీసీ సభ్యులు ఉన్నారు.

దేగాంలో పొలం బాట

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏడీఈ కృష్ణ, ఏఈ శ్రావణ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది వ్యవసాయ క్షేత్రాల్లో వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేశారు. అలాగే లూజ్ లైన్సను సరిచేశారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మన్లు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ ఆలయాల్లో కార్తీకమాస పూజలు



బోధన్‌రూరల్: కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయం, మారుతి మందిర్, వేంకటేశ్వర ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచక్రేశ్వర శివాలయంలో ఉదయం శివలింగానికి భక్తులు ప్రత్యేకాభిషేకం, పూజలు నిర్వహించారు. సాయంత్రం నిత్యదీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్ ఆధ్వర్యంలో ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. అర్చకులు గణేష్ మహరాజ్, ప్రవీణ్ మహరాజ్, మహేష పఠాక్, శివకుమార్, పట్టణ పెద్దలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరిస్తా



మాక్లూర్: గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్య ను పరిష్కరించటం తన బాధ్యతగా తీసుకుంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నా రు. మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పర్యటించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ, తరగతి గదులు తక్కువ గా ఉన్నాయని వెంటనే అదనపు గదులకు నిధులు ఇప్పించాలని గ్రామస్తులు, హెచ్ఎం కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే అదనపు గదులకు నిధులు ఇప్పించడంతో పాటు చిన్నాపూర్ గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	1,03,500
22 క్యారెట్స్	76,035		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 భూల్ భూలయ్య-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 భూల్ భూలయ్య-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్య (హిందీ)-9.35 4.10 సింగం అగైన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-9.25 క(తెలుగు)-12.35,7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 భూల్ భూలయ్య(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)